www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 20 నవంబర్ 2024

5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

వ్యాసరచన పోటీలకు 400 మంది హాజరు

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ప్రజాశక్తి - కె.గంగవరం

రాజ్యాంగ దినోత్సవం నవంబర్ 26ను పురస్కరించుకుని నిర్వహించే కార్యక్రమం కోసం మండల ఎస్‌సి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కుందూరు, దంగేరు, కె.గంగవరం పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన, వక్తృత్వం అంశాల్లో పోటీలు నిర్వహించారు. సుమారు 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు సంఘ నిర్వాహకులు ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆవశ్యకతను నేటి విద్యార్థులకు అవగాహన కోసం, రాజ్యాంగంలో మనకు గల హక్కులు విధులు గురించి వ్యాసరచన పోటీలు విద్యార్థులకు ఉపయోగపడతాయన్నారు ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘం నాయకులు గుణవంతుడు, రవి తదితరులు పాల్గొన్నారు.

కోడిగుడ్డు ధర పైపైకి..

- బహిరంగ మార్కెట్‌లో ఒక్కొక్కటి రూ.7
- కూరగాయల ధరలతో పోటీగా పెరుగుదల
- ఇబ్బందులు పడుతున్న సామాన్య ప్రజలు

పెరుగుతున్న డిమాండ్

ప్రజాశక్తి-రాజోలు

గుడ్డు ధర చూసి సామాన్యులు గుడ్లు తేలేస్తున్నారు. గతంలో ఎన్నడూలేని విధంగా రిటైల్ మార్కెట్లో గుడ్డు రూ.7 పొప్పున విక్రయాలు జరుగుతున్నాయి.గత ఏడాదితో పోలిస్తే కోడిగుడ్డు ధర అమాంతంగా పెరిగింది. గతేడాది ఇదే సీజన్‌లో రూ.6 ఉండేది. రెండేళ్లుగా పౌల్ట్రీ పరిశ్రమ నష్టాల్లో ఉంది. దీంతో, రైతులు కొత్త బ్యాచ్‌లు వేయలేదు. ఫలితంగా డిమాండ్‌కు తగ్గట్టు సరఫరా లేక పోవడంతో ధరలు పెరిగాయని వ్యాపారులు చెబుతున్నారు. గుడ్డు ధర గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగినా రైతుకు మాత్రం రూ.5.85 లభిం చేస్తోందని, రూ.6 వస్తేనే గిట్టుబాటు అని పౌల్ట్రీ రైతులు చెబుతున్నారు.

తగ్గిన దిగుబడి

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో వ్యవసాయం తరువాత పెద్ద పరిశ్రమగా పౌల్ట్రీ ఉంది. సుమారు 300 పౌల్ట్రీ ఫారాలు ఉన్నాయి. 1.40 కోట్ల కోళ్ల పెంపకం అవుతోంది. రోజుకు 1.10 కోట్ల గుడ్ల ఉత్పత్తి అవుతున్నాయి. 40 శాతం మేర గుడ్లు స్థానిక మార్కెట్లలో వినియోగిస్తుండగా, 60 శాతం గుడ్లు ఒడిశా, బీహార్, పశ్చిమబెంగాల్ వంటి రాష్ట్రాలకు ఎగుమతి చేస్తుంటారు. పౌల్ట్రీ పరిశ్రమ నాలుగేళ్లుగా నష్టాల్లో ఉంది. ఈ ఏడాది నవంబర్‌లో హోల్‌సేల్ మార్కెట్‌లో గుడ్డు ధర రూ.5.50 మాత్రమే పలికింది. హోల్‌సేల్ మార్కెట్‌లో 2017లో గుడ్డు ధర రికార్డు స్థాయిలో రూ.5.45కి చేరింది. తాజాగా ఈ రికార్డును బ్రేక్ చేస్తూ ధర రూ.7కు చేరింది. కోళ్లకు వినియోగించే మేత, దాణా ఖర్చులు ఇటీవల కాలంలో గణనీయంగా పెరిగాయి. మొక్కజొన్న, సోయా దాణాను అధికంగా వాడుతుంటారు. మొక్కజొన్న దాణా టన్నుకు ఏడాదిలో రూ.18 వేల నుంచి రూ.25 వేలు, సోయా రూ.50 వేల నుంచి రూ.80వేలకు పెరిగింది. అదే స్థాయిలో ధర పెరగక నష్టపోతున్నామని రైతులు వాపోతున్నారు. 2019కి పూర్వం దాణా రేటు తక్కువగా ఉండడంతో అప్పట్లో లాభాలు వచ్చాయి. పశ్చిమబెంగాల్, యుపి వంటి రాష్ట్రాల్లో ఇటీవల అక్కడ ప్రభుత్వాలు పౌల్ట్రీలను ప్రోత్సహిస్తున్నాయి. సబ్సిడీలు కల్పిస్తున్నాయి. దీంతో, అక్కడ గుడ్ల ఉత్పత్తి పెరుగుతోంది. దీంతో, మన రాష్ట్రం నుంచి ఎగుమతులు తగ్గాయి. కొన్నిసార్లు స్థానిక మార్కెట్‌పైనే ఆధార పడాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో గత రెండేళ్ల నుంచి కోళ్ల ఫారాల్లో నష్టాల కారణంగా కొత్త బ్యాచ్‌లు వేయడం లేదు.

భారంగా మారిన మేత ఖర్చులు

గతంలో కంటే ప్రస్తుతం కోళ్లఫారాల్లో కోళ్లకు వేసే మేత ఖర్చులు విపరీతంగా పెరగడంతో గుడ్డు ధర తప్పనిసరి పరిస్థితుల్లో పెంచాల్సి వస్తుందని కోళ్లఫారాల యజమానులు అంటున్నారు. మొక్కజొన్న, బియ్యం నూక ధరలు పెరగడం, అలాగే కూలీ ఖర్చులు రోజురోజుకూ పెరుగుతుండటంతో కోడిగుడ్డు ధరలు సైతం పెరుగుతు న్నాయని పౌల్ట్రీ అసోసియేషన్ నాయకులు చెబుతున్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో భోజన పథకాలు, గురుకుల పాఠశాలలు, వసతి గృహాలు, ఇతర ఉన్నత విద్యాసంస్థల్లో కోడిగుడ్లను విద్యార్థులకు అందిస్తున్నారు. అలాగే పల్లెల్లో, పట్టణాల్లో, నగరాల్లో న్యూడిల్స్ బండ్లు పెరగడంతో వీటి వాడకం పెరిగింది. దీంతో ఇటీవల కోడిగుడ్లకు డిమాండ్ పెరిగింది. డిమాండ్‌కు తగ్గ ఉత్పత్తి లేక ధర పెరుగుతుందని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి.

రోజురోజుకూ ధర పెరుగుతోంది

ప్రస్తుతం కూరగాయలు కొనలేని పరిస్థితి ఉండగా వాటికి తోడు కోడిగుడ్ల ధర రోజురోజుకూ పెరుగుతోంది. గుడ్డు ఒకటి విడిగా దుకాణాల్లో రూ.7 ధర పలుకుతోంది. ఇటు కూరగాయలు అటు కోడిగుడ్ల ధరలు పెరగడంతో పేదలు పచ్చడి మెతుకులకు పరిమితమవ్వాల్సి వస్తోంది.

- కందికట్ల గిరిజ, ఐద్వా నాయకురాలు, రాజోలు

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

ఎన్నికల ప్రచారంలో పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థి గోపిమూర్తి

తాళ్లరేవులో ప్రచారం నిర్వహిస్తున్న గోపిమూర్తి

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తానని ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థి బొర్రా గోపిమూర్తి అన్నారు. మంగళవారం మండలంలోని పలు పాఠశాలలు, కళాశాలలను సందర్శించి ఉపాధ్యాయులు, అధ్యాపకులను కలుసుకున్నారు. ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ స్వేచ్ఛాయుత వాతావరణంలో ఉపాధ్యాయులు పాఠాలు చెప్పే విధంగా, ఉపాధ్యాయ సమస్యల మీద అలుపెరగని పోరాటం చేస్తానని అన్నారు. 1998వ సంవత్సరం నుంచి నేటి వరకు ఉపాధ్యాయ, అధ్యాపక సమస్యలపై పోరాటాలు చేసినట్లు చెప్పారు. ఉభయ ఉమ్మడి గోదావరి జిల్లాల ఉపాధ్యాయులు, అధ్యాపకులు తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఉపాధ్యాయులకు అన్‌ఎస్ భారాలు లేకుండాను, బోధనేతర పనులు తొలగించే విధంగా కృషి చేస్తానని అన్నారు. కళాశాల రంగంలో ఉన్న జూనియర్ లెక్చరర్లు, డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల స్థిరీకరణకు సంబంధించి జిఒ 114 అమలు చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఎయిడెడ్ కళాశాలలో పనిచేసే అన్ ఎయిడెడ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం సగం విద్యారంగం ప్రయివేటు వ్యవస్థలోనే నడుస్తూ ఉందని, ఆ వ్యవస్థలో పనిచేస్తున్న సిబ్బంది పలు సమస్యలతో సతమతమవుతున్నారన్నారు. ప్రయివేటు పాఠశాలలు, కళాశాలలు, ఇంజనీరింగ్ కళాశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఇన్సూరెన్స్, మెడికల్ రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలు సాధించడానికి శాసనమండలిలో తన వంతు కృషి చేస్తానని అన్నారు. స్వచ్ఛందంగా ఉద్యోగానికి రాజీనామా చేసి ఉపాధ్యాయుల సమస్యల సాధన కోసం కృషి చేస్తున్న తనను ఎంఎల్‌సిగా గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ పర్యటనలో ప్రజా సంఘాల నాయకులు టేకుమూడి ఈశ్వరరావు, తొట్టిపూడి రాజా, బొజ్జ అశోక్, కాకర రవికుమార్ పాల్గొన్నారు.

డిజిటల్ లావాదేవీలపై అవగాహనా సదస్సు

సదస్సులో పాల్గొన్న బ్యాంకర్లు, మెప్మా రిసోర్స్ పర్సన్లు తదితరులు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

వీధి వ్యాపారులు డిజిటల్ లావాదేవీలపై అవగాహన కలిగి ఉండాలని నగర పంచాయతీ కమిషనర్ పి.రవి వర్మ సూచించారు. నగర పంచాయతీ కార్యాలయం సమావేశపు హాలు నందు మంగళవారం మెప్మా రిసోర్స్ పర్సన్‌లకు నిర్వహించిన డిజిటల్ లావాదేవీల సదస్సులో వీధి వ్యాపారులకు ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం సర్వీస్‌లపై అవగాహన కల్పించాలని సూచించారు. మెప్మా సిటీ మిషన్ మేనేజర్ భాస్కర్ మాట్లాడుతూ స్వానిధి, స్వాభిమాన్ వంటి పథకాల గురించి వార్డులలో విరివిగా సదస్సులు ద్వారా ప్రభుత్వ పథకాలను వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకర్లు, మెప్మా రిసోర్స్ పర్సన్ లు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి: ఎంపిపి

ప్రజాశక్తి - రావులపాలెం

మండలంలో సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని ఎంపిపి కర్రి లక్ష్మీ వెంకట నాగదేవి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ ఇ.మహేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సర్వ సభ్య సమావేశంలో ఎంపిపి పాల్గొన్నారు.ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు ఆయా శాఖల ప్రగతి నివేదికలు సమర్పించారు.ప్రజా ప్రతినిధులు గ్రామాల్లో గల వివిధ సమస్యలపై గళమెత్తారు. దేవరపల్లి పంచాయతీ కొబ్బరి చెట్లు పబ్లిక్ ఆక్షన్ నిర్వహించకుండా కాలయాపన చేస్తున్నారని తక్షణం బహిరంగ వేలం నిర్వహించి పంచాయతీకి ఆదాయం సమకూర్చాలని వైస్ ఎంపిపి గన్నవరపు వెంకట్రావు కోరారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజా అవసరాలకు అనుగుణంగా ప్రధాన సమస్యలు పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యుడు కుడుపూడి శ్రీనివాసరావు, వైస్ ఎంపిపిలు గన్నవరపు వెంకట్రావు, బొక్కా ప్రసాద్, ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, తహశీల్దార్ బి.మృత్యుంజయ రావు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి లక్ష్మీ వెంకట నాగదేవి

పర్యాటకానికి అవకాశం ఉన్న ప్రాంతం 'కోనసీమ'

ప్రజాశక్తి - కొత్తపేట

ఎంఎల్ఎ బండారు

పర్యాటకానికి అన్ని అవకాశం ఉన్న ప్రాంతం డాక్టర్ బి ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రాంతం అని కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు శాసనసభలో జరిగిన శాసన సభ సమావేశంలో మంగళవారం ప్రస్తావించారు. పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడిన ప్రాంతం అయిన కోనసీమ పారిశ్రామికంగా వసతులు వున్నా వెనుకబడి ఉందని, కేరళ తరహాలో పర్యాటకంగా అభిటవృద్ధికి కషి చేయాలని పర్యాటక శాఖా మంత్రి కందుల దుర్గేష్‌కి విజ్ఞప్తి చేశారు. గోదావరి నది జలపాతాలు, ఆహ్లాదకరమైన వాతావరణం, పచ్చని పైర్లు కలిగిన కోనసీమ ప్రాంతాన్ని పర్యావరణ పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ఆత్రేయపురం మండలం వాడపల్లిలో ప్రసిద్ధి చెందిన వెంకటేశ్వర స్వామి ఆలయానికి ప్రతీ శనివారం సుమారు 80 వేల మంది భక్తులు వస్తారని ఆయన అన్నారు. మందపల్లి శనీశ్వర స్వామి ఆలయం, అయిన విల్లి విఘ్నేశ్వర స్వామి ఆలయం, అంతర్వేది లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం వంటి పుణ్యక్షేత్రాలు ఎన్నో ఉన్న ప్రాంతం కనుక దేవాలయాల పర్యాటక ప్రదేశాలుగా కూడా అభివృద్ధి చేయాలని ఆయన కోరారు. కోనసీమ ప్రాంతం పర్యాటకంగా అభివద్ధి చెందితే తద్వారా జిల్లా అభివృద్ధికి దోహదపడుతుందని పర్యాటక మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

టాయిలెట్లపై అవగాహనా ర్యాలీలు

చెముడులంకలో అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి - యంత్రాంగం

ప్రపంచ టాయిలెట్ డే సందర్భంగా జిల్లాలో మంగళవారం అవగాహనా ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు పాల్గొని గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించారు.

అమలాపురం: గ్రామాలు, పట్టణాల లో వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగంపై విస్తృత ప్రచారం చేసి మన మరుగుదొడ్డి- మన గౌర వం పేరిట అవగాహన పెంపొందించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశం చారు. ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం పురస్కరించు కొని కేంద్ర జల శక్తి మంత్రిత్వపు శాఖ త్రాగునీరు మరియు పారిశుద్ధ్య శాఖ వారు ఆధ్వర్యంలో నవంబర్ 19 నుంచి డిసెంబర్ 10 వరకు స్వచ్ఛతా కార్యక్ర మాలు బహిరంగ మల విసర్జన రహిత గ్రామాలు, పారిశుద్ధ్య అంశాలపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించేందుకు వీలుగా రూపొం దించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం మండల స్థాయి వరకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవ పారిశుధ్య అంశాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య విభాగం సూపరింటెం డెంట్ ఇంజనీర్ సిహెచ్‌ఎన్‌వి.కష్ణారెడ్డి డిఇ పద్మనాభం తదితరులు పాల్గొన్నారు. **కె.గంగవరం:** అందరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి ఉండాలని ఎంపిడిఒ ఎన్.శ్రీనివాసరావు సూచించారు. ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా కె.గంగవరం ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులకు పలు సూచనలు చేసి మరుగుదొడ్ల ఆవశ్యకతను వివరించారు.. దీనిపై ప్రచురించిన కరపత్రాన్ని సమావేశంలో ఎంపిడిఒ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి ప్రధానోపాధ్యాయుడు పివి.బ్రహ్మానందం ఉపాధ్యాయులు విద్యార్థులుతదితరులు, పాల్గొన్నారు. **అల్లవరం:** ప్రపంచ టాయిలెట్ డే సందర్భంగా అల్లవరం లో నిర్వహించిన అవగాహనా ర్యాలీ లో జిల్లా పంచాయతీ అధికారి శాంతి లక్ష్మి మంగళవారం పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ నుండి సడక్ స్కూల్ వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు .అనంతరం పాఠశాల వద్ద విద్యార్థులకు మరుగుదొడ్డి ఆవశ్యకత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ బీష్మ మోహన్, ఇఒపిఆర్‌డి యు. నాగేంద్ర, కార్యదర్శి రాజమోహన్, సచివాలయం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. **ఆలమూరు:** మండల పరిధి 18 గ్రామాల్లో ఆయా సర్పంచ్ల ఆధ్వర్యంలో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. చెముడు లంకలో సర్పంచ్ తమన శ్రీనివాస్, జొన్నాడలో సర్పంచ్ కట్ట శ్రీనివాసరావు, మండల కేంద్రం ఆలమూరులో సర్పంచ్ నాతి లావణ్య కుమార్ రాజా ఆధ్వర్యంలో మన మరుగుదొడ్డి మన గౌరవం అంటూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు నాగిరెడ్డి వెంకటరత్నం, కొత్తపల్లి రాంబాబు, అడబాల వెంకట్రావు, దూలం వెంకటేశ్వరరావు, అడబాల ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మన మరుగుదొడ్డి మన గౌరవంపై ఎంపిడిఒ ఇంఛార్జి డిఎల్‌పిఒ ఐ.రాజు అవగాహనా సదస్సు నిర్వహించారు. ముందుగా గ్రామంలో మరుగుదొడ్ల వినియోగంపై ర్యాలీ నిర్వహించారు. ఈనెల 19 నుంచి డిసెంబర్ 10 వరకు పై దానిపై ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఎఒ మెహర్ ప్రకాష్ ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ పి.పద్మావతి, ఎపిఒ అరుణకుమారి, ఏపిఎం ఎం.ధనరాజు, ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుంధతి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కె.గంగవరం ఎంపిడిఒ ఎన్ .శ్రీనివాసరావు

అల్లవరంలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డిపిఒ

పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్



ఎంపిపి భవానీకి వినతిపత్రమిస్తున్న 104 సిబ్బంది

104 సర్వీసులను ప్రభుత్వమే నిర్వహించాలని విజ్ఞప్తి

ప్రజాశక్తి - రామచంద్రపురం

సిఐటియు అనుబంధ సంస్థ 104 యూనియన్ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ప్రభుత్వమే 104 సర్వీసులను నిర్వహించాలి అని విజ్ఞప్తి చేశారు. సుదీర్ఘకాలంగా 104 వ్యవస్థలో పని చేస్తున్న డీఈవో, డ్రైవర్లను ప్రభుత్వమే పిహెచ్‌సిల ద్వారా నేరుగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అరబిందో యాజమాన్యం నుంచి రావలసిన బకాయిలు పిఎఫ్, ఇంక్రిమెంట్స్, ఇఎస్ఐ ఇప్పించాలని సమస్యలు పరిష్కరించాలని. మంగళవారం రామచంద్రపురం మండలం ఎంపిపి అంబటి భవానీకి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా 104 యూనియన్ అధ్యక్షులు పలివెల చంద్రశేఖర్ పైలెట్ కె. శ్రీనివాసరావు వినతి పత్రం అందజేశారు.

చెస్ పోటీలకు గౌతమ్ ఎంపిక

ప్రజాశక్తి - కాట్రేనికోన

చెయ్యరు శ్రీనివాస అటానమస్ ఇంజినీరింగ్ కళాశాల సిఎస్ఇ భాగానికి చెందిన తృతీయ సంవత్సరం బీటెక్ చదువుతున్న కొల్లు గౌతమ్ ధర్మా సౌత్ జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల చెస్ ఛాంపియన్ షిప్ ఎంపికయ్యాడు. ఇటీవల విజయవాడలో నిర్వహించిన అంతర కళాశాలల చెస్ ఛాంపియన్ షిప్ సెలక్షన్ ట్రయల్స్ (2024-25)లో ప్రతిభ కనబరిచి కనబరిచాడు. గౌతమ్ 5వ స్థానంలో నిలిచి జెఎన్‌ఎన్‌టియుకె విశ్వవిద్యాలయం స్థాయిలో ఎంపికై డిసెంబర్ 4న చెన్నై వెల్ టెక్ యూనివర్శిటీలో నిర్వహించనున్న సౌత్ జోన్ అంతర్ విశ్వవిద్యాలయముల చెస్ ఛాంపియన్ షిప్ హాజరు కానున్నాడు. ఈ సందర్భంగా కళాశాలలో మంగళవారం అభినందన సభ నిర్వహించారు. విద్యార్థిని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస కుమాం, కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ డివిఎస్ఎస్.వర్మ, పాలక వర్గ సభ్యులు సందీప్, కళాశాల విద్యా శాఖాధిరి డాక్టర్ జయలక్ష్మి, సిఎస్ఇ విభాగాధిపతి వి .సాయి ప్రియా, వివిధ విభాగాల అధిపతులు అభినందించారు.

33 మందికి రక్త పరీక్షలు

ప్రజాశక్తి - కొత్తపేట

స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు మంగళవారం అమలాపురం ఎఆర్‌టి నోడల్ సెంటర్ తరపున స్థానిక ఐసిటిసి ఆధ్వర్యంలో హెచ్ఐవితో బాధపడుతున్న రోగులకు రక్తపరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలకు మొత్తం 33 మ రోగులు హాజరైయ్యారు. కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ గన్నవరపు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ హెచ్ఐవితో బాధపడుతున్న వారు క్రమం తప్పకుండా మందులు వాడుతూ సరైన పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ మోర్త వంశీ, డాక్టర్ దివ్య, హెడ్ సిస్టర్ దేవి జనని, కౌన్సిలర్ మెల్లం దుర్గ ప్రసాద్, ఐసిటిసి ల్యాబ్ టెక్నీషియన్. అడబాల వెంకట రత్నం తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ఘనంగా ఇందిరా గాంధీ జయంతి

ప్రజాశక్తి -యంత్రాంగం

మాజీ ప్రధాని ఇందారాగాంధీ జయంతిని జిల్లా పలు చోట్ల మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.

మామిడికుదురు: పేదల ఆశాజ్యోతి మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయ మని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొండేటి చిట్టిబాబు అన్నారు. నగరంలో ఇందిరా జయంతి వేడుకలు నిర్వహించారు బిఎస్ మూర్తి రోడ్ లో. అభ్యున్నతి ఉన్నత ప్రాథమిక పాఠశాల వద్ద ఇందిరాగాంధీ విగ్రహానికి చిట్టిబాబు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించినారు ఈ కార్యక్రమంలో. మండల శాఖ అధ్యక్షులు అప్పన శ్రీరామకష్ణ, నీతి పూడి బాల సత్యనారాయణ, గెడ్డం వెంకటేశ్వరావు, కొండేటి వెంకటేశ్వరావు, కొండేటి స్టాలిన్ బాబు, వేగి రామకష్ణ , సురేష్ బాబు, వానరాశి దుర్గారావు తదితరులుపాల్గొన్నారు. **అమలాపురం:** అమలాపురం జెడ్‌పి హైస్కూల్ సెంటర్ వద్ద ఉన్న దివంగత నేత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద జయంతి వేడుకలు అమలాపురం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పిసిసి ఉపాధ్యక్షులు కొత్తూరు శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ఒంటెద్దు బాబి, పిసిసి అధికార ప్రతినిధి ముషిణి రామకృష్ణారావు, ఎఐసిసి మెంబర్ యార్లగడ్డ రవీంద్ర, జిల్లా సెక్రటరీ నిమ్మకాయల ప్రసాద్, పార్టీ నాయకులు దేవరపల్లి రాజేంద్ర బాబు, బిఎజె. డబ్ల్యూ. రెడ్డి బాబు, మహిళా నాయకురాల తదితరులు పాల్గొన్నారు.

నగరంలో ఇందిరా గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కొండేటి చిట్టిబాబు

విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే చర్యలు

ప్రజాశక్తి - ఆలమూరు

విద్యార్థినులపై ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ ఎం.అశోక్ హెచ్చరించారు. మండల కేంద్రంలోని జెడ్‌పి హైస్కూల్లో ఆయన ఆధ్వర్యంలో మంగళవారం మహిళా సంరక్షణపై విద్యార్థినులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థినులకు సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడుల గురించి వివరించారు. ఇంట్లో తల్లిదండ్రులు, పాఠశాలలో ఉపాధ్యాయుల మాట వింటే భవిష్యత్తు బాగుంటుందన్నారు. ముఖ్యంగా మొబైల్ ఫోన్స్ వినియోగం తగ్గించుకోవాలని విద్యార్థినులకు సూచించారు. ఈవ్‌టీజింగ్, సోషల్ మీడియా, ఉమెన్ ట్రాఫికింగ్, చట్టాల గురించి వారికి వివరించారు. ఎవరైనా మిమ్మల్ని వేధిస్తుంటే 112 నంబర్‌కు కాల్ చేస్తే వెంటనే పోలీసులు స్పందిస్తారని తెలిపారు.

మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్‌కు సత్కారం

ప్రజాశక్తి - అంబాజీపేట

ఎపి మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ గా మండపేట కు చెందిన మందపల్లి చంద్రశేఖర్ ఇటీవల నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన స్వగృహంలో మంగళవారం కె.పెదపూడి గ్రామానికి చెందిన రాష్ట్ర ఎస్‌సి సెల్ టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి పెదపూడి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు మందా రాజేష్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

చంద్రశేఖర్ ను సత్కరిస్తున్న శ్రీనివాసరావు

ముగ్గులను పరిశీలిస్తున్న డి.శివకుమారి

విద్యార్థులకు ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా కపిలేశ్వరపురం శాఖా గ్రంథాలయంలో మంగళవారం గ్రంథాలయ అధికారిణి డి.శివకుమారి ఆధ్వర్యంలో పాఠశాలలకు చెందిన విద్యార్థినిలకు ముగ్గులు పోటీలు నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంసందర్భంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఈ రంగవల్లులు పోటీలను పాఠశాల హెచ్‌ఎం, మహిళా ఉపాధ్యాయులు, లైబ్రేరియన్ శివకుమారి ప్రారంభించారు. జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. శివకుమారి మాట్లాడుతూ 20న గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సందర్భంగా విజేతలకు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

నడిమిలంకలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందగా మరో ఇద్దరు యువకులు గాయపడ్డారు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గొల్లలమామిడాడకు చెందిన యు.అనుకుమార్, యు.అభిషేక్, ఎ.సురేష్ కోత మిషన్ ఆపరేటర్లుగా పని చేస్తున్నారు. వీరు మచిలీపట్నం నుంచి మంగళవారం తెల్లవారుజామున గొల్లల మామిడాడ వెళుతున్నారు. ఈ సమయంలో ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని నడిమిలంక సమీపంలో మోటార్ సైకిల్ అదుపుతప్పి పడిపోయారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అనుకుమార్(23) అమలాపురం కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ప్రమాదంలో గాయపడిన అభిషేక్, సురేష్ చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై ఎస్ఐ జి.జ్వాలా సాగర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మోటార్ సైకిల్‌ను ఢీకొన్న లారీ

భర్త మృతి, భార్యకు గాయాలు

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని మురారి గ్రామ శివారు జాతీయ రహదారి పక్కనే ఆగి ఉన్న మోటార్ సైకిల్ ను లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరు గాయాలపాలయ్యారు. ఎస్ఐ శివనాగు తెలిపిన వివరాల ప్రకారం...కిర్లంపూడి మండలం సోమవరం గ్రామానికి చెందిన చల్ల వెంకటరమణ అతని భార్య లక్ష్మీ కలిసి మోటార్ సైకిల్‌పై రాజమహేంద్రవరం వెళ్లి తిరిగి వస్తూ మండలంలోని మురారి గ్రామం శివారున ఆగారు. అదే సమయంలో లారీ వేగంగా వారిని ఢీకొంది. ఈ ప్రమాదంలో వెంకటరమణ(53) తలకు బలమైన గాయ కావడంతో ఆసుపత్రికి తీసుకెళ్లే సమయానికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారని తెలిపారు. అతని భార్య గాయాలతో బయటపడిందని, ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

30 మద్యం సీసాల స్వాధీనం

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని నీలపల్లి రహదారిలో ఎక్సైజ్ సిఐ కె.కోటేశ్వర్ ఆధ్వర్యంలో మంగళవారం తనిఖీలు నిర్వహిస్తుండగా మద్యాన్ని తరలిస్తున్న కాలా శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకుని, అతని నుంచి 30 మద్యం సీసాలు, మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ ఎస్ఐ. నాగేంద్ర కృష్ణ తెలిపారు.

సారా బట్టీపై దాడి

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని జె. కొత్తూరు గ్రామంలో నిర్వమిస్తున్న సారా బట్టీపై దాడి చేసినట్లు ఎస్ఐ రఘునాథరావు తెలిపారు. కొత్తూరు గ్రామానికి చెందిన వి.దుర్గయ్య నాటు సారా బట్టీ నిర్వహిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో దాడి చేశామని, ఈ దాడిలో 10 లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని అతనిని అరెస్టు చేసినట్లు తెలిపారు. సారా తయారీకి సిద్ధం చేసిన 400 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు తెలిపారు.

అనుచిత వ్యాఖ్యలు చేసిన 16 మంది అరెస్ట్

ప్రజాశక్తి - తుని

సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన 16 మందిపై కేసులను నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు సిఐలు జి.చెన్నకేశవరావు, ఎం. గీతారామకృష్ణ తెలిపారు. మంగళవారం తుని రూరల్ సర్కిల్ పోలీస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సోషల్ మీడియా ట్విట్టర్, ఫేస్‌బుక్, వాట్సాప్‌లలో ప్రభుత్వ పెద్దలను, వారి మనోభావాలను దెబ్బతీస్తూ పార్టీల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెట్టిన తుని పట్టణం, తుని రూరల్ పరిధిలో ఉన్న చింతమనేని గణేష్, కాకినాడ గణేష్, నాగం దొరబాబు, అడపా సురేష్, ఎ.గణేష్ వీరవెంకటరమణ, చింతకాయల చినబాబు, బండారు బ్రహ్మానాయుడు, షేక్ క్వాజా, ఏలూరు బాలు, ఎలిగొండ జార్జ్ కిరణ్, ఈసరపు సాయి, మగసిల నాగ శ్రీను, దిబ్బ శ్రీను, పెనుగొండ వెంకటరమణ, కొరుప్రోలు లలితలపై కేసులు నమోదు చేసి కొంతమందిని కోర్టుకు తరలించడం జరిగిందన్నారు. వీరిలో కొంతమందికి బెయిల్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. మరి కొంతమందిని ఐడెంటిఫై చేసి వారిని కూడా అరెస్ట్ చేస్తామని చెప్పారు. యువకులు సోషల్ మీడియా ద్వారా వేరువేరు గ్రూపుల్లో వచ్చిన పోస్టులను మరొక గ్రూపులో షేర్ చేసే వారిపైన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

ఏడుగురిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు

ప్రజాశక్తి - పిఠాపురం

మద్యం సేవించి వాహనం నడిపుతున్న ఏడుగురుపై పోలీసులు కేసు నమోదు చేశారు. పట్టణంలోని ఉప్పాడ బస్‌స్టాండ్ సెంటర్, పాదగయ జంక్షన్‌లో పిఠాపురం పట్టణ, గ్రామీణ, గొల్లప్రోలు, కొత్తపల్లి పోలీస్ స్టేషన్ల సిబ్బందితో కలిసి ఆయన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. వాహన పత్రాలు సరిగ్గా ఉన్నాయో, డ్రైవింగ్ లైసెన్స్‌ను పరిశీలించారు. ఆటో డ్రైవర్లకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి రఘువీర్ విష్ణు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడిపిన, నిబంధనలు పాటించకున్న చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐ శ్రీనివాస్, ఎస్ఐలు మణికుమార్, గుణశేఖర్, రామకృష్ణ, వెంకటేష్, సిబ్బంది పాల్గొన్నారు.

13 మందికి జరిమానా, ముగ్గురికి జైలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

మద్యం తాగి వాహనం నడుపుతున్న కొందరికి జైలు శిక్ష, పలువురికి జరిమానా విధించినట్లు కోరంగి ఎస్ఐ.సత్యనారాయణ తెలిపారు. సోమవారం డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ 16 మందిలో 13 మందికి ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున జరిమానా విధించినట్లు తెలిపారు. జరిమానా చెల్లించని ముగ్గురికి 2 రోజులు జైలు శిక్ష విధించారు. బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న పదిమందికి ఒక్కొక్కరికి రూ. 300 చొప్పున జరిమానా విధించినట్లు తెలిపారు.

800 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని కాట్రావులపల్లి నుంచి రామేశంపేట వెళ్లే రహదారిలో పలు ప్రాంతాలను ఎక్సైజ్ పోలీసులు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో సారా తయారీకి సిద్ధం చేసిన 800 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సిఐ కెవివిడి.అర్జునరావు తెలిపారు.

డ్రోన్ టెక్నాలజీతో సాగులో విప్లవాత్మక మార్పులు

జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

ప్రజాశక్తి - అమలాపురం

ఇటీవల కాలంలో వ్యవసాయ రంగం నందు వచ్చిన గణనీయమైన విప్లవాత్మక సాంకేతిక ఆవిష్కరణలలో డ్రోన్ టెక్నాలజీ ఒకటని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు డ్రోన్ టెక్నాలజీ నందు శిక్షణ ఇచ్చే ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ డిజైన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ కర్నూలు సాంకేతిక ప్రతినిధులు కె.కృష్ణనాయక్, నరేష్ బాబు, విష్ణు మూర్తి కలెక్టర్‌తో సమావేశమై శిక్షణ కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ శిక్షణ సంస్థ ద్వారా రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టుగా అంబేద్కర్ కోనసీమ జిల్లా సత్యసాయి జిల్లాలను ఎంపిక చేసిం దన్నారు. వీరు ఐదు రోజులపాటు స్థానికంగా వ్యవసాయ రంగంలో డ్రోన్స్ పాత్ర వినియోగం బేసిక్ డ్రోన్స్ టెక్నాలజీ కాంపోనెంట్స్ వారీగా డ్రోన్ ఫంక్షనింగ్, డ్రోన్ అసెంబ్లింగ్, కొలాబరేషన్ ఆఫ్ డ్రోన్, డ్రోన్ ఫ్లయింగ్ ఫీల్డ్ వర్క్ అంశాలపై ప్రాథమిక దశలో అవగా హన పెంపొందిస్తారని రెండవ దశలో సర్వే, శాంతి భద్రతలు, ట్రాఫిక్ రద్దీ నియంత్రణ, మెడికల్ అండ్ హెల్త్ అప్లికేషన్స్, విపత్తుల నిర్వహణ అంశాలపై శిక్షణ ఇస్తారన్నారు. ఈ శిక్షణలో ఉదయం పూట టెక్నాలజీ సంబంధిత అంశాల పైన గోదావరి భవన్ నందు సాయంత్రం ప్రయోగాత్మకంగా ప్రక్రియ జిఎంసి బాలయోగి స్టేడియం నందు నిర్వహిస్తారన్నారు. జిల్లాలో మూడు డివిజన్ల నుంచి రెండేసి మండ లాలను ఎంపిక చేసి, 100 మంది విద్యావం తులైన అభ్యుదయ రైతులను, మరో 100 మంది విద్యావంతులైన స్వయం సహాయ సహ యక సంఘాలలో చురుకైన పాత్ర పోషించే మహిళలను ఎంపిక చేయాలన్నారు. డ్రోన్స్ సాంకేతిక సహాయకు లుగా మరో 30 మంది అగ్రికల్చర్ బిఎస్‌సి చదివిన విద్యార్థులను ఎంపిక చేసి డిసెంబర్ రెండో వారంలో నిర్వహించే శిక్షణకు సిద్ధం చేయాలన్నారు. 1500 ఎకరాలకు ఒక డ్రోన్ చొప్పున ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ ఆధారిత మండలాలలోని ఎస్‌హెచ్‌జి సంఘాలకు డ్రోన్ దీదీ పథకం ద్వారా డ్రోన్స్ కొనుగోలుకు గరిష్ఠంగా రూ.10 లక్షల వరకు

సమావేశంలో వివిధ అంశాలపై అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

రుణాలు మంజూరు చేస్తున్నాయని దీనిలో రూ.8లక్షలు సబ్సిడీగా అందిస్తున్నా యని రెండు లక్షలు మండల సమాఖ్య సభ్యులు కాంట్రిబ్యూషన్ ద్వారా చెల్లించాలని ఆయన స్పష్టం చేశారు వీరు అదే ప్రాతిపదికన మండలాలలో వ్యవసాయ రంగంలో వీటిని వినియోగిస్తారన్నారు. వైమానిక వాహనాల కారణంగా వ్యవసాయం సమూలంగా పరివర్తన చెందుతుందని, పనుల ను సులభంగా సకాలంలో చేయడం వల్ల వ్యవసా య పెట్టుబడులను రైతులకు తగ్గించి రైతులకు లాభదాయకతను పెంచడంలో వ్యవసాయంలో డ్రోన్లు కీలక పాత్ర పోషించ నున్నయన్నారు. రైతులు తమ భూమిని మరింత సమర్థవంతంగా కవర్ చేయడానికి డ్రోన్లను ఉపయోగిస్తున్నారన్నారు. సాంప్రదాయ పద్ధతుల కంటే తక్కువ సమయంలో నానో ఎరువులు పురుగుమందులు పిచి కారీ ప్రక్రియ రాను రాను తగ్గిపోతున్న కార్మిక శక్తితో ప్రమేయం లేకుండా ఉప యోగించడంలో ఈ టెక్నా లజీ రైతులకు ఎంతో మేలు చేకూర్చనుందన్నారు. డ్రోన్లు నీటిపారుదల నిర్వహణ, ఆరోగ్యాన్ని పర్యవేక్షించడం, తెగుళ్లు, కలుపు, మొక్కలు, ఇతర ప్రమాదాలను గుర్తించి పొలంలోని అన్నిభాగాల కు సరైన మోతాదులో ఎరువులు అందేలా చూడడం వంటివి చేయగలవ న్నారు. అంతేకాకుండా డ్రోన్లు విలువైన డేటాను అందిస్తాయనీ, ఇవి రైతులకు రాబోయే ఉత్పత్తిని అంచనా వేయడానికి పంట సస్యరక్షణ నీటియా జమాన్య నిర్వహణకు సహాయపడతాయన్నారుఈ సాంకేతిక పురోగతి రైతులను వారి కార్యక లాపాలను మెరుగ్గాచేయ డానికి అనుమతిస్తుం దనీ, చివరికి స్థిరమైన ఉత్పాదక వ్యవసాయ పద్ధతులకు దారి తీస్తుందన్నారు. సాగు క్షేత్రాలను కచ్చితంగా సమగ్రంగా మ్యాప్ చేయడానికి అనుమతిస్తుందన్నారు. ఈ వివరణాత్మక మ్యాప్ లు, డ్రైనేజీ నమూనాలు, స్థలాకతి, నేల కూర్పు వంటి విలువైన విషయా లను అందిస్తాయన్నారు, ఇవి సరైన భూ నిర్వహణ పద్ధతుల కోసం సమాచా రంతో కూడిన నిర్ణయం తీసుకోవడానికి మద్దతు ను ఇస్తాయ న్నారు. విత్తనాలు నాటడం కోసం డ్రోన్ల వాడకం సాంప్రద య పద్ధతులకు తక్కువ ఖర్చుతో కూడుకున్న సమర్థవంతమైన ప్రత్యామ్నాయంగా ఉపయోగపడుతుందన్నారు. డ్రోన్-మౌంటెడ్ డిస్పెన్సర్లు విస్తారమైన భూమిలో విత్తనాలను ఖచ్చితంగా పంపిణీ చేయగలవని మాన్యువల్ శ్రమను తగ్గించి నాటే వేగాన్ని పెంచుతాయ న్నారు. సుస్థిర వ్యవసాయానికి, ముఖ్యంగా పరిమిత నీటి వనరులు ఉన్న ప్రాంతాల్లో సమర్థ వంతంగా పనిచేస్తాయన్నారు. రైతులపంట దిగుబడులు ఆదాయాలను పెంచ డానికి డ్రోన్లు తక్కువ ఖర్చుతో కూడిన మార్గాలను అందిస్తాయని క్రియాత్మకంగా డ్రోన్లు రైతులకు స్థిరమైన వ్యవసాయ పద్ధతులను అమలు చేయడానికి సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవడా నికి ఉపకరిస్తాయన్నారు. వ్యవసాయ రంగంలో డ్రోన్ల స్వీకరణ రైతులకు అనేక ప్రయోజనాలను తెచ్చి పెడుతోందన్నారు. క్రాప్ మానిటరింగ్ వంటి శక్తివంతమైన సెన్సార్లు హై-రిజల్యూషన్ కెమెరాలతో, డ్రోన్లు రైతులకు చీడపీడలు, పోషకాహార లోపాలు లేదా నీటి కొరత వంటి సమస్యాత్మక ప్రాంతాలను వెంటనే గుర్తిం చేలా చేస్తాయన్నారు. వారి పొలాల యొక్క ఖచ్చితమైన వైమానిక ఫొటోలను సంగ్రహించడం ద్వారా, డ్రోన్లు వ్యవసా యంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకు రానున్నాయన్నారు. రసా యనాలు నీటి వినియోగాన్ని తగ్గించ డంలో రైతులకు సహాయం చేయడం ద్వారా, డ్రోన్లు పర్యావరణ అనుకూల వ్యవ సాయ పద్ధతులకు దోహదం చేస్తాయన్నారు. అధునా తన సాంకేతిక పరిజ్ఞానా న్ని ఉపయోగించి, డ్రోన్లు పొలాల మీదుగా ఎగిరి కచ్చితమైన డేటాను అందించగలవన్నారు. వ్యర్థాలను, అనవసర ఖర్చులను తగ్గించి తక్కు వ వనరులతో దిగుబడు లను పెంచ డానికి ఉపయోగపడ తాయన్నారు. సహజ వనరులను రక్షించి వ్యవసాయానికి స్థిరమైన మార్గాన్ని ప్రోత్సహి స్తుందన్నారు. ఈ పద్ధతి పర్యావరణానికి ప్రయోజనకరంగా ఉండటమే కాకుండా, పొలాలు దీర్ఘకాలికంగా ఆరోగ్యంగా ఉత్పాదకంగా ఉండేలా చూస్తుందన్నా రు. స్థిరమైన వ్యవసాయా న్ని అభివృద్ధి చేయడంలో డ్రోన్ టెక్నాలజీ ఉపకరిస్తుందన్నారు. డ్రోన్లు భవి ష్యత్తులో వ్యవసాయ రంగాన్ని నడిపించేందుకు సిద్ధం అవుతు న్నాయ న్నారు. డ్రోన్లు సామర్థ్యాల పై అవగాహన పెరిగేకొద్దీ మెరుగైన దిగుబడుల తోపాటుగా వ్యవసాయ రంగానికి ఉజ్వల భవిష్యత్తు సంప్రాప్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ డాక్టర్ శివ శంకర్ ప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వి.బోసుబాబు, జిల్లా సహకార అధికారి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జొన్నాడ సచివాలయంలో ఆధార్ సేవలు

ప్రజాశక్తి - ఆలమూరు

జొన్నాడ సచివాలయంలో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాన్ని మంగళవారం సర్పంచ్ కట్టా శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అనువుగా ఆధార్ సేవలు అందజేస్తున్నట్లు తెలిపారు. స్థానిక జడ్‌పి హైస్కూల్ విద్యార్థులకు ఉపయోగకరంగా సచివాలయంలో ఆధార్ సేవలు అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి జి.శ్రీను, కార్యదర్శి సిహెచ్ సుభాష్, కంప్యూటర్ ఆపరేటర్ వీరాస్వామి, సచివాలయ సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తాగునీటి ట్యాంక్ నిర్మాణం పరిశీలన

ప్రజాశక్తి - ఆలమూరు

చెముడులంక శివారు గాంధీనగరంలో నిర్మాణంలో ఉన్న తాగునీటి సరఫరా ట్యాంకు నిర్మాణ పనులను ఆలమూరు మాజీ డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు నాగిరెడ్డి వెంకటరత్నం, కార్యదర్శి సిహెచ్.సుభాష్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ దేవి, స్థానిక కూటమి నాయకులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీనగరంలో 40 కెఎల్. కెపాసిటీతో రూ. 37.70 లక్షలతో నిర్మిస్తున్న వాటర్ ట్యాంకు నిర్మాణం, బోర్వెల్, విద్యుత్ వంటి ఇతర సదుపాయాలు ఏర్పాటు పూర్తయింది అన్నారు. అయితే ఇంకా ఇంటింటికీ పైప్ లైన్ల పనులు మిగిలి ఉన్నాయన్నారు. అప్పుడు పూర్తి స్థాయిలో గ్రామానికి త్రాగునీటి సరఫరా అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అడబాల వెంకట్రావు, దూలం వెంకటేశ్వరరావు, అడబాల ఆదినారాయణ, దూలం శ్రీనివాస్, కొత్తపల్లి రాంబాబు, లంకలపల్లి ఆంజనేయులు, సిరంగుల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

అల్లవరంలో ఆటో యూనియన్ నూతన కార్యవర్గ సభ్యులు

ఆటో యూనియన్ కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - అల్లవరం

అల్లవరం మండలంలోని ఆటో యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక మంగళవారం అల్లవరంలో ఏకగ్రీవంగా జరిగింది. నూతన కార్యవర్గ ఎన్నికతోపాటు ఇంతవరకు వేరుగా ఉన్న అల్లవరం ఆటో యూనియన్ అంబేద్కర్ కోనసీమ జిల్లా యూనియన్‌లో విలీనం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా నాయకులు కొప్పుల సత్తిబాబు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు సంఘటితం అవ్వడం ద్వారా తమ సమస్యలు పరిష్కరించుకునేందుకు అవకాశం కలుగుతుందన్నారు. అల్లవరంలోని ఆటోవాలాలు ఇప్పటికే సంఘటితంగా యూనియన్ నిర్వహించుకోవడం అభినందనీయమని, అయితే జిల్లా స్థాయిలో ఇప్పటికే బలంగా ఉన్న యూనియన్‌లో విలీనం అవ్వడం ద్వారా వారి సమస్యలు పరిష్కారానికి అవకాశం కలుగుతుందన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆటోవాలా అధ్యక్షుడు వాసంశెట్టి సత్తిరాజు, జిల్లా కార్యదర్శి ఊటాని వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వానికి వినతి పత్రం అందించి తమ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. అల్లవరం ఆటోవాలా నూతన కార్యవర్గ అధ్యక్షునిగా చేగొండి పెద్దిరాజు, కార్యదర్శిగా యలగన ఆదినారాయణ, ఉపాధ్యక్షులుగా అయితాబత్తుల సురేష్, సిహెచ్ సుబ్బరాజు కోశాధికారిగా ఈతకోట బాలాజీ, సహాయ కార్యదర్శులుగా కొల్లు వెర్రియ్య, కొలిశెట్టి లోవరాజులు ఎన్నికయ్యారు.

15లోగా నాట్లు పూర్తి చేయాలి

ప్రజాశక్తి - అంబాజీపేట

మాట్లాడుతున్న ఎడిఎ రామ్మోహన్‌రావు

రైతులు డిసెంబర్ 15 లోగా రబీ నాట్లు పూర్తి చేసుకోవాలని పి.గన్నవరం ఎడిఎ ఎస్‌జెవి.రామ్మోహనరావు అన్నారు. రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకంలో భాగంగా ఇరుసుమండ లో మంగళవారం రైతుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. నారుమడిలో రైతులు తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలు పై జిల్లా వనరుల కేంద్రం, వ్యవసాయ అధికారి జి.మనోహర్ కృష్ణ వివరించారు. విత్తనాల ఎంపికలో తెగుళ్ల తట్టుకొనే రకాలైన ఎంటియు -1121 (శ్రీ ధృతి) ఎంపిక చేసుకోవాలన్నారు. విత్తన శుద్ధి సుడోమనాస్, ఫ్లోరిసిస్, కిలో విత్తనానికి 10 గ్రాములు లేదా కార్బండి జామ్ మూడు గ్రాములు కిలో విత్తనానికి కలిపి తీసుకోవాలన్నారు. అనంతరం నారుమడి సస్యరక్షణ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి సిహెచ్‌డి.విజయ్ కుమార్, ఎఒ దుర్గారావు, మాజీ సర్పంచ్ ఆకుల దొరబాబు, రైతులు దంతులూరి వీర వెంకట సత్యనారాయణ రాజు, ఎం.నాగేశ్వరరావు, వి. రామకృష్ణ పరమహంస, టి. సూర్యారావు,విఎఎన్ కిరణ్ దుర్గ , రైతులు పాల్గొన్నారు.

ఘనంగా గణపతి హోమం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

స్థానిక అగస్తేశ్వర, పాపవినాశేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం గణపతి హోమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్తీకమాసం సందర్భాన్ని పురస్కరించుకుని వై.కిరణ్ శర్మ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు కాలదారి కృష్ణ భగవాన్, పలువులు రుత్వికులు అంగర గ్రామానికి చెందిన కెకె.రాజు దంపతులచే స్వామివారికి అభిషేకాలు, విశేష పూజలు, గణపతి హోమం తదితర పూజా కార్యక్రమాలు వేద మంత్రోచ్చారణ నడుమ శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వాహణ అధికారి, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

అభ్యంతరకర పోస్టులు పెట్టిన వారిపై ఫిర్యాదు

ప్రజాశక్తి- అల్లవరం

సిఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ వారి కుటుంబ సభ్యులపై సామాజిక మాధ్యమాల్లో అభ్యంతరకరంగా పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మండల తెలుగు యువత అధ్యక్షులు ముత్యాల బాబి ఆధ్వర్యంలో మంగవారం అల్లవరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అభ్యంతరకర సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలిశెట్టి బాబులు రొక్కల నాగేశ్వరరావు, కంకిపాటి గోపి, కంకిపాటి వీరబాబు, చెల్లు మంగతాయారు, జల్లి వెంకటరమణ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వేగాయమ్మపేటలో అన్నదానం

ప్రజాశక్తి - రామచంద్రపురం

కార్తీకమాసం సందర్భంగా రామచంద్రపురం మండలంలోని వేగాయమ్మ పేట గ్రామంలో గల సాయిబాబా ఆలయం వద్ద మంగళవారం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ నిర్వహకులు దెందులూరి భీమశంకరం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పరిసర గ్రామాల నుండి ప్రజలు అన్నదాన కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా భీమశంకరం తెలిపారు. గ్రామంలోని పలువురు దాతలు అన్నదాన కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించారని ఈ సందర్భంగా వివరించారు.

ఎజిపి ప్రసన్నను సత్కరిస్తున్న వెటర్నరీ ఎడి రామకృష్ణ తదితరులు

ఎజిపి విద్యా ప్రసన్నకు సత్కారం

ప్రజాశక్తి - ఆలమూరు

స్థానిక సివిల్ కోర్ట్ ప్రభుత్వ న్యాయవాదిగా బాధ్యతలు స్వీకరించిన బూసి విద్యా ప్రసన్నను మండల పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని ఆమె నివాసంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వయసులోనే విద్యాప్రసన్న ఎజిపిగా బాధ్యతలు స్వీకరించడం గర్వకారణం పేర్కొన్నారు. రామచంద్రపురం యానిమల్ హస్బెండరీ అసిస్టెంట్ డైరెక్టర్, స్థానిక ప్రభుత్వ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఓ.రామకృష్ణ, పెన్షనర్స్ జిల్లెల్ల యేసు రాజు, కెవిఆర్ బాపూజీ, ఎస్టీయూ నేత ఎం.రాజగోపాల్ ,అడ్వకేట్ కాళిదాసు ధనరాజులు ఎజిపి విద్యా ప్రసన్నకు దుశ్శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. పేదలకు న్యాయాన్ని అందించడంలో తగిన సలహాలు, సూచనలను అందించాలని విద్యా ప్రసన్నను వారంతా కోరారు.

గొంది ఎన్ఆర్ఐ కువైట్ యూత్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - సఖినేటిపల్లి

గొంది ఎన్నారై కువైట్ యూత్ వారు సమాజానికి చేస్తున్న సేవలు అభినందనీయమని సఖినేటిపల్లి మండలం గొంది గ్రామ ఎంపిటీసీ సభ్యులు కొల్లాబత్తుల నాని అన్నారు. గొంది గ్రామం పల్లవుపాలెం ప్రాంతానికి చెందిన బర్రె దుర్గ భవాని కి ఇటీవల జరిగిన విద్యుత్ ప్రమాదంలో కుడి చెయ్యిని కోల్పోయి వైద్యం చేయించుకుంటోంది. చిన్న వయసులో ప్రమాదం బారిన పడిన దుర్గ భవాని కి వైద్యం ఖర్చుల నిమిత్తం గొంది ఎన్నారై కువైట్ యూత్ సభ్యులు స్పందించారు. బిఎన్ఆర్ఐ యూత్ తో కలిసి రూ.25 వేలు బాధితురాలు దుర్గ భవానికి ఎంపిటీసీ సభ్యులు కొల్లాబత్తుల నాని, గొంది ఎన్నారై కువైట్ వ్యవస్థాపకులు బీర జయకుమార్ దొండపాటి రమేష్ ల అందజేశారు. కార్యక్రమంలో కువైట్ ఎన్ఆర్ఐ.గొంది అధ్యక్షులు మట్టా చిట్టిబాబు, ఉపాధ్యక్షులు గేదెల యాకోబు రాజు, కార్యదర్శి నల్లి బాబీ,కోశాధికారి మోకా ప్రసాద్, గ్రూప్ సభ్యులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

సాయం అందిస్తున్న గొంది ఎన్ఆర్ఐ కువైట్ యూత్

పట్టుభద్రుల ఎన్నికల బరిలో రవిరాజు

ప్రజాశక్తి - పి.గన్నవరం

ఉభయగోదావరి జిల్లాల పట్టుబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో పోటీ చేస్తున్నట్లు పి.గన్నవరం మండలం గంటి పెదపూడి గ్రామానికి చెందిన మంతెన రవి రాజు తెలిపారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ సమస్య పరిష్కారంకు కృషి చేస్తానన్నారు. కరోనా కాలంలో, వరదల సమయాలలో, చేసిన సేవా కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. హామీలు ఇవ్వడమే కాకుండా అమలు పరిచే విధంగా చేతలతో చేసిచూపిస్తానన్నారు. ఇప్పటి వరకు వైసిపిలో జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులుగా కొనసాగానని ఏ పార్టీతో సంబంధం లేకుండా ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్నట్లు రవిరాజు ప్రకటించారు.

రక్తదానంపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - కొత్తపేట

సిద్ధార్ధ జూనియర్ కళాశాల, శతాబ్ద డిగ్రీ కళాశాల విద్యార్థులకు మంగళవారం రక్తదానంపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ కె.నాగమోహన్ మాట్లాడుతూ 26న జితేంద్ర సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొత్తపేట ఆర్ఎస్ బిసి కన్వెన్షన్ హాల్ నందు మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఎవరైనా విద్యార్థులు రక్తదానం చేయొచ్చని తెలిపారు. రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేస్తారని, దాత కుటుంబ సభ్యులకి ఎప్పుడైనా రక్తం అవసరమైతేబ్లడ్ ప్యాకెట్లు పొందే అవకాశం ఉంటుందన్నారు. జితేంద్ర సేవా ఫౌండేషన్ ద్వారా ఇటీవల తమ కళాశాలలో చదివే విద్యార్థికి వైద్య చికిత్స నిమిత్తం దాతల సహకారంతో ఆర్థిక సాయం అందజేశారన్నారు.

ఆహ్వాన కరపత్రాలు ఆవిష్కరిస్తున్న అయ్యాజీ వేమా తదితరులు

12న సేవా పురస్కార అవార్డుల ప్రదానం

ప్రజాశక్తి - రాజోలు

పి.గన్నవరం సాయి తేజా జూనియర్ కళాశాల్లో మమత స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో డిసెంబర్ 12న గద్దర్ జాతీయ సేవా పురస్కార అవార్డుల కార్యక్రమం నిర్వహిస్తున్నామని గద్దర్ జాతీయ మమత స్వచ్ఛంద సేవా సమితి వ్యవస్థాక అధ్యక్షులు కోరుకొండ జాన్ పేర్కొన్నారు. మంగళవారం రాజోలులో మాజీ ఎంఎల్ఎ మానేపల్లి అయ్యాజీ వేమ చేతుల మీదుగా గద్దర్ జాతీయ మమత స్వచ్ఛంద సేవా సమితి వ్యవస్థాక అధ్యక్షులు కోరుకొండ జాన్ ఆధ్వర్యంలో ఆహ్వాన కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మానేపల్లి అయ్యాజీ వేమా మాట్లాడుతూ సేవకులను గౌరవించడం మంచి కార్యక్రమం చేపట్టారని కోరుకొండ జాన్ ను అభినందించారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కోనసీమజిల్లా లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ముదునూరి అక్కి రాజు ఫౌండేషన్ చైర్మన్ ముదునూరి లతేంద్రవర్మ పాల్గొన్నారు. ఇద్దరినీ జాన్ కార్యక్రమానికి ఆహ్వానించారు.

CHANGE OF NAME

I, VEERA VENKATA SIVA NAGA SURESH BAVISETTI, Son of VEERA VENKATA VARA PRASADA RAO BAVISETTI, Resident of D.No. 4-35, Panduru, Kakinada, Andhra Pradesh - 533005 have changed my name from **VEERA VENKATA SIVA NAGA SURESH BAVISETTI** (Old Name) to **SURESH BAVISETTI** (New Name). Henceforth, I shall be known as **SURESH BAVISETTI** for all purposes.

దస్తావేజులు పోయినవి

కాకినాడ జిల్లా, గండేపల్లి మండలం, గండేపల్లి గ్రామానికి చెందిన దుంగల మాధవి రమాదేవి, భర్త: నాగేశ్వరరావు (లేటు), డోర్ నెం. 1-43, గండేపల్లి గ్రామంలో నివసిస్తున్నాను. జగ్గంపేట సబ్ రిజిస్టర్ నందు నా పేరున రిజిస్టర్ కాబడిన సర్వే నంబర్ 424-1 రిజిస్టర్డ్ దస్తావేజులు ది. 12-11-2024వ తేదీన గండేపల్లి నుండి జగ్గంపేట తీసుకొని వెళ్ళుచుండగా దారిలో పడిపోయినవి. నేను ఎంత వెతికినను నా డాక్యుమెంట్స్ దొరకలేదు. దొరికినవారు ఈక్రింది నెంబరుకు తెలియజేయగలరు.

సెల్: 81068 25807
9494666784

IN THE COURT OF THE AGENT TO GOVERNMENT (DIST.COLLECOTR) AT KOTHAGUDEM.
O.S.NO. 249 OF 2022

Between:
Godla Ramesh .... Plaintiff
Vs.
Kothapally Venkateswara Rao ..... Defendant

To,
Kothapally Venkateswara Rao
S/o Raju, Age: 40 yrs, Occ: Agriculture,
R/o Gogubaka Village, Yetapaka Mandal,
East Godavari District.

Whereas the plaintiff has filed the above suit for recovery of money on the file of Agent to Government District Collector at Kothagudem and the suit is posted on 07-12-2024 for appearance of any objections. Hence you are hereby informed to appear before this court on 07-12-2024 at 11:00 A.M either by yourself or through your counsel filing which the matter will be decided ex-parte

'By order of the court
MANTRIPRAGADA RAVI THEJA
Advocate

మహారాజశ్రీ రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No.273/2023
In I.P. No.7/2023

Between
పట్నాల ఎన్. వి . ఈశ్వర రావు
... పిటిషనర్ /పిటిషనర్
మరియు
వాకాడ సత్యనారాయణ మరియు ఇతరులు .... రెస్పాండెంట్స్/ రెస్పాండెంట్స్
R2 వాకాడ సత్యనారాయణ,
S/o.అప్పారావు C/o లేటు నందగిరి సంజీవరావు గారి ఇల్లు, 43 సం.లు, హిందూ, నిల్ R/o డోర్ నెం. 19-8-1 మైత్రి డిజైనర్స్ వీధి, రత్నంపేట, రామచంద్రపురం టౌన్ మరియు మండలం, R.C.P.J.C.J.C.

పై నెంబరు పిటిషన్ నందు R1 రెస్పాండెంట్ హాజరు నిమిత్తం **ది. 25-11-2024** వాయిదా అయి ఉన్నది. కావున మీరు ఆ రోజు **ఉదయం గం 10-30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా కానీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరు కాబడి మీ సంజాయిషీని తెలియజేసుకోవలెను. లేనిచో సదరు పిటిషన్ ను మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియచేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి)

రామచంద్రపురం
డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
19-11-2024
కముజు సూర్యనారాయణ
వాది తరపు అడ్వకేటు
సెల్ :9849379828

ప్రకటన
మహారాజశ్రీ కాకినాడ 3వ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. No. 291/2024, I.A. No. 264/2012,
O.S. No. 16/2010

Between:
పిటీషనరు: యరమాటి వీర రాఘవులు
AND
రెస్పొండెంట్లు: వై.కృష్ణ, వగైరా
To:
4వ రెస్పొండెంటు: బొడ్డు సుబ్బాయమ్మ, W/o. రాజు, డో.నెం. 4-141, రామాలయం వీధి, గంర్రేడు, పెదపూడి మండలం, కాకినాడ జిల్లా.

పై నెంబరు దావాలో పైన తెలిపిన 4వ రెస్పొండెంటునకు శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం ఎన్నిసార్లు సమనులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందు వలన సదరు పైన తెలిపిన 4వ రెస్పొండెంటు పై కోర్టు వారి ఎదుట **ది. 29-11-2024వ తేదీ ఉదయం 10.30 ని॥లకు** హాజరయి ఆక్షేపణలు ఉన్న ఎడల తెలియపర్చుకోవలెను. లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానించబడునని యిందుమూలంగా తెలియచేయడమైనది.

మెర్ల సూర్యనారాయణ
మల్లంపల్లి సర్వేశ్వరరావు
కాకినాడ
15-11-2024
అడ్వకేట్స్, కాకినాడ